

# ఎమ్మెల్యే సాంబన్న కృషి...

## పర్చూరు ప్రగతికి జెడ్పి నిధులతో బాటలు

## 19 పనులకు రూ. 93.50 లక్షలు మంజూరు

## నిధులు విడుదల చేస్తూ సీఈవో ఉత్తర్వులు

## స్మశానవాటికలు,గ్రామీణ రోడ్లు,ప్రహరి నిర్మాణాలు





**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ మే 30**

పర్చూరు నియోజకవర్గ అభ్యున్నతే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారు. జిల్లా పరిషత్ జనరల్ ఫండ్ నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తూ జిల్లా పరిషత్ ముఖ్యకారణర్వాహణాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలో 19 పనులకు గాను రూ .93.50 లక్షలు నిధులు మంజూరు చేశారు. ప్రధానంగా గ్రామాలలో హిందూ ముస్లిం ఎస్సీ స్మశానవాటికలు, గ్రామీణ ప్రాంతాలలో లింక్ రోడ్లు, స్మశానాల ప్రహరీ నిర్మాణాలు, మంచినీటి వసతికి నిధులు విడుదల చేశారు.

**గ్రామాలలో అభివృద్ధి పనులు ఇలా..**

మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో హిందూ స్మశాన వాటిక వారి నిర్మాణానికి రూ.10లక్షలు, అలాగే మార్టూరులోని బండి నాగేశ్వరరావు కాలనీ ఎస్సీ స్మశాన వాటికకు రూ.10 లక్షలు, యద్దనపూడి గ్రామంలో పెంట్యాల వెంకటేశ్వర్లు ఇంటి నుంచి సైదులు ఇంటి వరకు రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం, యద్దనపూడి మండలంలో గన్నవరంలో రమణాయ కుంట గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, పర్చూరు మండలం నాగులపాలెం ముస్లిం స్మశాన వాటిక ప్రహరి నిర్మాణానికి రూ.10 లక్షలు, పర్చూరు మండలం గొల్లపూడి గ్రామంలో ఎస్టి కాలనీ మంచినీటి వసతికి రూ .3 లక్షలు, పర్చూరు మండలం ఉప్పుటూరులో హోమియోపతి వైద్యశాల బిల్డింగ్ నిర్మాణానికి రూ.10 లక్షలు, ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామంలో బాపినీడు కుంట గ్రావెల్ రోడ్డుకు రూ.4 లక్షలు, పూసపాడులోని ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వయా తిమిడ్తపాడు గ్రావెల్ రోడ్డుకు రూ.3.50 లక్షలు, పూసపాడులోని ఆర్ అండ్ బి రోడ్డు నుంచి స్వర్ణ కెనాల్ గ్రావెల్ రోడ్డుకు రూ.3 లక్షలు , చిన్నగంజాం మండలం చింతగుంపల హిందూ స్మశాన వాటికకు రూ.5 లక్షలు, చింతగుంపల ఎస్సీ స్మశాన వాటికకు రూ .5 లక్షలు, కడవకుదురు ఒంగోలు చీరాల డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, కారంచేడు ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10 లక్షలు, కారంచేడు కుంట డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేశారు.

**అరాచక పాలన నుంచి అభివృద్ధి పరుగులు...**

వైసిపి ఐదేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రతినిత్యం ప్రజల కోసం అభివృద్ధి దిశగా పనిచేస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో తనకున్న పరిచయం, ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి నిధులు భారీగా తీసుకొస్తున్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి చేసి నిధులు మంజూరు చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పెన్ పవర్
ప్రకాశం

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### 27 మంది బాధితులకు 24.56 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ







**కందుకూరు పెన్ పవర్, మే 30**

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల పాలిట వరమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 27 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 24.56 లక్షల రూపాయల చెక్కులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు పేర్కొన్నారు.పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిది వరం లాంటిదని, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల వైద్య విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాకుండా ఉండేటటువంటి జబ్బులకు వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తున్నారని, ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నందుకు ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలియజేశారు.సీఎం సహాయం చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదేళ్ల వెంకట రమణయ్య ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులను కూటమి

# ప్రభుత్వం ఆదుకుంటుంది

**-పొగాకు రైతులకు మెరుగైన ధర కల్పిస్తాం**

**-చివరి ఆకు వరకు పొగాకు పంటను**

**-కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది**

**-ఎవరో వచ్చి చెప్పే మాయ మాటలను రైతులు నమ్మవద్దు**

**-పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి రైతులు, బయ్యర్ల మీటింగ్ లో పాల్గొన్న**

**-ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**









**కందుకూరు పెన్ పవర్, మే 30:**

ప్రభుత్వం పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

సోమవారం ఉదయం పామూరు రోడ్ లోని 27 వ నెంబర్ పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి ధరలపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ గతంలో కిలో పొగాకు ప్రారంభం 230 నుంచి 300 వరకు ఉండేదని ప్రస్తుతం 280 నుంచి రాను రాను ధర తగ్గిపోతుందని తెలిపారు. గత ఏడాది లో గ్రేడ్ ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేశారని, ప్రస్తుతం లోగ్రేడ్ కొనుగోలు చేయకపోవడంతో బోర్డుకు తెచ్చి తిరిగి వెనక్కి తీసుకెళ్తున్నామని రైతులు ఎమ్మెల్యే తో తెలిపారు. రైతులు సమస్యలు విన్న ఎమ్మెల్యే కొనుగోలుదారులైన కంపెనీ ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయరన్న భయం రైతులలో ఉన్నదని పర్సంటేజీలు పెంచి అన్ని రకాలుగా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే రైతులు , బయ్యర్లు, బోర్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పొగాకు కొనుగోలకు కృషి చేయాలని కోరారు. రైతులు బాగుంటేనే కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరు ఇలా ఒకరికి ఒకరు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతులెవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. ఎవరో వచ్చి చెప్పే మాయ మాటలు రైతులను నమ్మవద్దని కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పొగాకు రైతులను గిట్టుబాటు ధర కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రైతు సంఘం నాయకులు తాటికొండ రమణయ్య, మాదాల రమణయ్య, పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, అల్లం వెంకటేశ్వర్లు, పొడపాటి మహేష్, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ రఫీ, శ్రీహరి నాయుడు, నాదెళ్ల రమణయ్య బోర్డు అధికారులు రైతులు పాల్గొన్నారు.

### ఒక్క పిలుపుతో మహానాడుకు స్వచ్ఛందంగా తరలివచ్చిన నియోజకవర్గ పసుపు దండుకు కృతజ్ఞతలు తెలిపిన మహానాడులో గిద్దలూరు మార్క్ చూపించారు -ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మే 30**

దేవుని గడప “కడప” లో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన “మహానాడు” కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గంనుండి ఒక్క పిలుపు తో స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చి కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేసిన గిద్దలూరు నియోజకవర్గ పసుపు సైనికులకు కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అంటూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి తెలిపారు. దార్శనిక నేత నారా చంద్రబాబు నాయుడు పై నమ్మకం, భావితరపు నాయకుడు నారా లోకేష్ పై ఉన్న విశ్వాసం ప్రతి ఒక్కరి ముఖంలో స్పష్టంగా కనిపించిందన్నారు తెలుగుదేశం పార్టీకి నిజమైన బలంగా నిలిచి మహానాడును విజయవంతం చేసిన నియోజకవర్గంలోని ప్రతి పసుపు సైన్యానికి, ఒక్కరికి పేరుపేరునా నా అభినందనలు అన్నారు మహానాడు మహా సంబరాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా, కార్యకర్తలకు అసౌకర్యం కలుగకుండా నిర్వహించిన పార్టీ యంత్రాంగానికి నా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు.

## గిద్దలూరులో అగ్ని ప్రమాదం!!



**గిద్దలూరు పెన్ పవర్ మే 30**

గిద్దలూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలోని మెయిన్ బజార్లో షార్ట్ సర్క్యూట్ తో ఒక ఇంట్లో మంటలు వ్యాపించాయి.ఆ సమయంలో ఇంట్లో వాళ్ళు ఎవరు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు ఇంట్లో ఉన్న సామాన్లు మంటలకు భస్మీపటలం అయ్యాయి . ఇంటి యజమానులు తిరుమల, తిరుపతికి వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వెళ్లారని స్థానికులు తెలియజేశారు. అగ్ని ప్రమాదం సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోనికి తీసుకొచ్చారు మంటలు చుట్టుపక్కల వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకోవడంతో చుట్టుపక్కల ఇండ్ల వాండ్లు ఊపిరి పీల్చుకున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే!

### పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన

**పొదిలి, పెన్ పవర్, మే 30**

మద్యం సేవించి వాహనాలు నడిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన హెచ్చరించారు లారీలు, టిప్పర్లు నడిపే డ్రైవర్లు మద్యం తాగి నడుపుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్న దృష్ట్యా ఎస్ ఐ వేమన శుక్రవారం నాడు పట్టణ శివారులోని మార్కాపురం అడ్డరోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా వాహనాల డ్రైవర్లకు పలు సూచనలు సలహాలు అందించారు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల అటువంటి వ్యసనాలకు డ్రైవర్లు దూరంగా ఉండాలని ఎస్సై వేమన సూచించారు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ వేమన హెచ్చరించారు వాహనాల తనిఖీ కార్యక్రమంలో ఎస్ ఐ వేమనతోపాటు పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# యోగ ఆంధ్ర ప్రోగ్రాం కార్యక్రమాలకు డుమ్మా కొడుతున్న కొందరు అధికారులు, సిబ్బంది







**కొమరోలు పెన్ పవర్ మే 30**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహిస్తున్న యోగ ఆంధ్ర ప్రోగ్రాం కార్యక్రమాలకు మండలం లోని కొంతమంది అధికారులు , వారి సిబ్బంది దుమ్మ కొడుతున్నట్లుగా తెలిసింది దీనితో ఎంపీడీవో మస్తాన్వలి వారిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న యోగ ఆంధ్ర ప్రోగ్రాం కార్యక్రమాలకు మండల పరిధిలోని అన్ని శాఖల శాఖల అధికారులు సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 27వ తేదీ నుంచి ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ఎంపీడీవో అధ్యక్షతన యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఆ సందర్భంగా యోగా మాస్టర్లు జయరామయ్య పొట్టి సుబ్బారావు తదితరులు యోగాసనాలు వేస్తూ వాటిపై అధికారులు సిబ్బందికి అవగాహన కల్పిస్తూ వారితో యోగాసనాలు వేయిస్తున్నారు. సదరు కార్యక్రమాలకు మండల పరిషత్ రెవెన్యూ వెలుగు విద్యుత్ విద్య ఐసిడిఎస్ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఆశా కార్యకర్తలు వీఆర్వోలు గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది హాజరవుతూ యోగ పై శిక్షణ పొందుతున్నారు .దీనితో ఆ కార్యక్రమాలు గత నాలుగు రోజులుగా ఉత్సాహంగా ఉల్లాసంగా సాగుతున్నాయి ఈనెల 31వ తేదీ శనివారంతో సదరు కార్యక్రమాలు ముగియనున్నాయి. అయితే యోగ ఆంధ్ర కార్యక్రమాలు ప్రారంభమైనప్పటి నుంచి కొన్ని శాఖల అధికారులు ,ఆ శాఖలకు సంబంధించిన సిబ్బంది కార్యక్రమాలకు దుమ్మా కొడుతున్నట్టుగా సమాచారం. దీనితో ఎంపీడీవో మస్తాన్వలి ఆయా శాఖల అధికారులు సిబ్బందిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు, సిబ్బంది, ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించడంతోపాటు ,వారు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడులను తగ్గించే సంకల్పంతో యోగ ఆంధ్ర ప్రోగ్రాం కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నదని, అయితే కొంతమంది అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రదర్శిస్తూ యోగ కార్యక్రమాలకు గైర్హాజరు కావడం విచారకరమని ఆయన తెలిపారు .గత నాలుగు రోజులుగా కార్యక్రమాలకు హాజరవుతున్న పలు శాఖల అధికారులు సిబ్బంది యోగ పై శిక్షణ పొందుతూ అవగాహన పెంచుకుంటూ, సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. కావున ఇప్పటివరకు కార్యక్రమాలకు హాజరు కాని అధికారులు ,సిబ్బంది ముగింపు రోజైనా తప్పనిసరిగా హాజరుకావాలని, లేని యెడల వారిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు కాగా నాలుగవ రోజు శుక్రవారం నిర్వహించిన యోగ కార్యక్రమాలు ఉల్లాసంగా ఆనందంగా సాగాయి.

## కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం పై రెవెన్యూ, ఆరెస్కె సిబ్బందికి శిక్షణ





**గిద్దలూరు పెన్ పవర్ మే 30**

గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ ఎమ్ ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో లో కౌలు రైతులకు”పంట సాగు హక్కు పత్రం” జారీ పై మండలం లోని గ్రామ రెవిన్యూ అధికారులు, ఆర్ ఎస్ కె సిబ్బందికి శుక్రవారం నాడు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 2025-26 వ సంవత్సరానికి గిద్దలూరు మండలానికి 1534 కౌలు కార్డులు టార్గెట్ ఇవ్వడం జరిగిందని , ఈ కార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమే అని తెలియజేస్తూ దీని వలన భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని, కౌలు రైతులకు పంట మీద మాత్రమే హక్కు ఉంటుంది గాని భూమి మీద ఎటువంటి హక్కు ఉండదని తెలిపారు. దేవాదాయ భూములకు కౌలు కార్డ్స్ ఇవ్వవచ్చని,అసైన్మెంట్ పొలాలకు కౌలు కార్డ్స్ ఇవ్వకూడదని తెలిపారు. ఒకే కుటుంబం లోని భార్య భర్త లకు, తండ్రి కొడుకులకు కూడా ఇవ్వకూడదని తెలుపుతూ ప్రభుత్వం నిర్ణంచిన సమయం లో కౌలు రైతులకు కార్డ్స్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భూ యజమానులతోపాటు కౌలు రైతులు కూడా ప్రభుత్వం ద్వారా అందే ప్రతి ఒక్క పథకం లో అర్హులు కావాలనే ఉద్దేశ్యం తో పంట సాగుదారు హక్కు చట్టం తీసుకురావడం జరిగిందన్నారు . కౌలు రైతులకు కూడా భూ యజమానులతో సమానంగా పంట నమోదు, అన్నదాత సుఖీభవ,పంటల భీమా, పంట నష్ట పరిహారం, కౌలు రుణాలు, ధాన్యం కొనుగోలు, సబ్సిడీ పై విత్తనాలు పంపిణీ మొదలైన పథకాలు పొందవచ్చనన్నారు . గ్రామస్థాయిలో ప్రతి ఒక్క రైతు సేవా కేంద్ర సిబ్బంది కౌలు రైతులకు తెలియజేసి సంబంధిత పత్రాలు తీసుకొని వీఆర్వో ని సంప్రదించి కౌలు పత్రాలు పొందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కరరావు, వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులు ,రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి.



**కొమరోలు పెన్ పవర్ మే 30**

కొమరోలు పట్టణ పరిధిలో నిర్వహిస్తున్న రెండు పెట్రోల్ బంకులను, రెడ్డిచెర్లలోని రెండు రేషన్ షాపులను, కొమరోలు లోని ఒక ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ప్రతి నెల చివరి వారంలో పెట్రోల్ బంకులను, ఆర్వో ప్లాంట్లను, గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేసే కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి కొమరోలు సమీపంలో గల ఇండియన్ పెట్రోల్ బంకును, అలాగే కొమరోలు కు ఉత్తరం వైపున వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల నయారా పెట్రోల్ బంకును తాసిల్దార్ తమ సిబ్బందితో ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆమె పెట్రోల్ బంకు ద్వారా వినియోగదారులకు పంపిణీ జరుగుతున్న పెట్రోల్ నాణ్యత, కొలతలను, ధరలను పరిశీలించారు. పెట్రోల్ బంకులలోని రికార్డులు తనిఖీ చేసి పెట్రోలు స్టాక్, ధరలు, వినియోగదారులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర వాటిని పరిశీలించారు. ఆ సందర్భంగా ఆమె పెట్రోల్ బంకు నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు .అనంతరం కొమరోలు లోని రాము ఆర్ఓ ప్లాంట్ ను సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజలకు శుద్ధమైన ,నాణ్యమైన తాగునీరు ను అందించాలని సూచించారు. అనంతరం రెడ్డి చర్ల గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలోని రెండు రేషన్ షాపులను తనిఖీ చేశారు. ఆ సందర్భంగా రేషన్ షాప్ కు వచ్చిన స్టాక్ ను, రికార్డులను పరిశీలించారు .జూన్ నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న రేషన్ను వినియోగదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని పంచదార ను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మించి అదనంగా వసూలు చేయడం నేరమని, అవినీతి అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు .ఆ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్లు పెద్ద దేవా నాయక్ రంగనాయకులు, పలువురు వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.



## పొదిలిలో సినిమా థియేటర్లను తనిఖీ చేసిన మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి





**పొదిలి, పెన్ పవర్, మే 30**

పొదిలిలో శుక్రవారం నాడు మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి సినిమా థియేటర్లను ఆకస్మిక తనిఖీ జరిపారు ఈ సందర్భంగా ఆయా థియేటర్లలో శానిటేషన్ తోపాటు తినుబండారాల రేట్లు, టిక్కెట్ల ధరలు తదితర వాటి నీ పరిశీలించారు సినిమా హాళ్లలో ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని థియేటర్ల యాజమాన్యాలకు కమిషనర్ నారాయణరెడ్డి హెచ్చరించారు అలాగే స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ను కూడా ఆయన తనిఖీ నిర్వహించారు ఆర్టీసీ బస్టాండ్ లో హోటల్ తో పాటు అక్కడ ఉన్న వివిధ స్టాల్స్ ను కమిషనర్ నారాయణరెడ్డి పరిశీలించారు ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన సూచించారు అలాగే బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని ఆయన ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్ రావు ను కోరారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బైరెడ్డి, బోయిళ్ళ



**పామూరు, పెన్ పవర్, మే 30**

మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామంలో శుక్రవారం సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు పోలు సుధాకర్ రెడ్డి సారధ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో లక్ష్మీ నరసాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మన్నేపల్లి విజయ శేఖర్, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, గవిరెడ్డి రమణారెడ్డి, గవిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఇల్లూరి శ్రీనివాసులు రెడ్డి, బోయిళ్ళ తిరుపతిరెడ్డి, గవిరెడ్డి శ్రీదేవి గ్రామస్తులు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# ఎస్ టిసి కి రూ 300 కోట్లు కేటాయించి రంగంలోకి దించాలి

## - రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 30**

పొగాకు రైతును ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్ టిసికి రూ 300 కోట్లు కేటాయించి; రంగంలోకి దించి కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధి బృందం తో కలసి ఒంగోలు -2 ( త్రోవగుంట) వేలం కేంద్రాన్ని వారు సందర్శించారు. వేలం నిర్వహణ తీరు, మార్కెట్ లో లభ్యమవుతున్న ధరలు,; తదితర అంశాలపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. పొగాకు బోర్డు,ఐటిసి వ్యవహారిస్తున్న తీరు పట్ల ఆయన మండిపడ్డారు. ఐటీసి కంపెనీ రైతులకు సరైన ధర కల్పించకుండా నియంత్రిస్తున్నట్లు ఆరోపించారు. పొగాకు ధర పతనం అవుతున్నా ఐటిసి షేర్లు ధర పెరగడం లో ఆంతర్యం ఏమిటని;కంపెనీ ప్రతినిధులను; ప్రశ్నించారు. రైతుల పక్షానరైతు ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు సందర్శించినప్పుడు అయిదో పదో పెంచడం, ఆ తరువాత ధరలు దిగజార్చడం పట్ల ఆయన అధికారులను కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించారు. గత ఏడాది మంచి ధర లభించడంవల్ల, బ్యాంకులు బారెన్ కు రూ 7.50 లక్షలు రుణాలు ఇవ్వడం, ఈ ఏడు కూడా లాభాలు వస్తాయని భావించిన రైతులు ఎక్కువ విస్తీర్ణం లో సాగుచేసారని, అయినప్పటికీ, వర్షాల కారణంగా సరైన దిగుబడి రాలేదని పలువురు రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. లో గ్రేడ్ అసలు కొనడం లేదని, గ్రేడ్ పొగాకు; క్వింటాకు రూ 7500 తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లు, ఇదే పరిస్థితి కొనసాగితే బారిన్ కు రూ 4 లక్షలు నుంచి రూ 5 లక్షలు నష్టం వచ్చే ప్రమాదం ఉందని రైతులు బ్రహ్మారెడ్డి, పోలినేని ఆదినారాయణ తదితరులు ఏకరువు పెట్టారు. ఈ నష్టాలు కంటే క్రాప్ హాలిడే ప్రకటించడం ఉత్తమమని రైతులు ఆవేదన చెందారు. లో గ్రేడ్ కొనుగోలు చేయకపోతే రైతులు కోలుకునే పరిస్థితి లేదన్నారు.; కొనుగోళ్ల ప్రక్రియ, మార్కెట్ ధరల గురించి వేలం నిర్వహణ అధికారి జె తులసి, ఐటీసి, ఇతర కంపెనీల ప్రతినిధులతో శ్రీనివాసరావు చర్చించారు. మరోవారం రోజుల్లో విదేశీ ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని లో గ్రేడ్ కొనే వీలుందని వేలం అధికారిణి పేర్కొన్నారు. ఈ అంశం పై శ్రీనివాసరావు తీవ్రంగా స్పందిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి నుంచి ముఖ్య మంత్రి వరకు హామీలు ఇస్తూనే ఉన్నారని, ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. మిర్చి రైతులకు ఇచ్చిన మద్దత్తు ధర హామీ అమలు కాలేదని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ ప్రభుత్వానికి రైతులపట్ల ఎటువంటి ప్రేమ లేదన్నారు. అప్పుల పాలై పొగాకు రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, ఇటీవల మార్టూరు పర్యటించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు సమీపంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించేందుకు మనసు రాలేదని విమర్శించారు. పొగాకు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, గిట్టుబాటు ధర లభించక, 30 శాతం పొగాకును కొనుగోలు కు నిరాకరిస్తూ ఒక వైపు బోర్డు, మరో వైపు ఐటీసి పొగాకు రైతుల తో జూదమాడుతున్నాయని ఆరోపించారు. ఐటిసి వంటి కంపెనీల గుత్తాధిపత్యం పత్యం వల్ల పొగాకు ధరలు రోజురోజుకుపతనం అవుతున్నాయని, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రైతులు దివాలా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు పోరాడి సాధించుకున్న టొబాకో బోర్డు ను లేకుండా చేయాలని కంపెనీలు కుట్ర చేస్తున్నట్లు విమర్శించారు. పొగాకు రైతులను గట్టెక్కించవలసిన భాద్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం ట్రేడర్స్ తో చర్చించాలని, ఎస్ టిసి ద్వారా కనీసం 25శాతం పొగాకు కొనుగోలు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం రంగంలోకి దిగితే కంపెనీలు కొనుగోలు కు పోటీలో ఉంటాయని, తక్షణమే ప్రభుత్వం ఎస్ టి సి కి రూ 300 కోట్లు కేటాయించి కొనుగోలు చేయించాలని వారు డిమాండ్ చేసారు. గిట్టుబాటు ధర కోసం రైతులు; ఐక్యమై పోరాటం చేయాలని; సూచించారు. రైతులకు తాము అండగా నిలుస్తామని వారికి; భరోసా ఇచ్చారు.రైతుల సమస్యలపై తాము ప్రభుత్వంతో చర్చించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. వేలం కేంద్రం సందర్శించిన వారిలో సిపి ఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, కౌలు రైతుసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, రైతు సంఘ అధ్యక్ష కార్యదర్శులు జుజ్జూరు జయంతి బాబు, పమిడి వెంకటరావు, జిల్లా ఉపాధ్యక్షులు; పెంట్యాల హనుమంతరావు, కిలారి పెద్దబ్బాయి,బెజవాడ శ్రీనివాస రావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘ జిల్లా; కార్యదర్శి వి బాలకోటయ్య, ఉపాధ్యక్షులు టి శ్రీకాంత్, గోగినేని బసవ పున్నయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## పొదిలిలో కూరల విక్రయ కేంద్రంలో అగ్ని ప్రమాదం





**పొదిలి, పెన్ పవర్, మే 30**

పొదిలిలో ఒక కూరల విక్రయ కేంద్రంలో శుక్రవారం నాడు అగ్నిప్రమాదం జరిగింది స్థానిక విశ్వనాధపురం లోని జూనియర్ కళాశాల రోడ్డులో గల ఒక కూరల విక్రయ కేంద్రంలో గ్యాస్ సిలిండర్ పేలడంతో ప్రమాదం సంభవించింది అయితే ఆ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది ఈ ప్రమాదంలో వంట పాత్రలు పూర్తిగా కాలిపోయాయి అయితే ప్రమాదం జరిగిన కూరల విక్రయ కేంద్రం పైన ఉన్న డాన్స్ మరియు మ్యూజిక్ కేంద్రంలో కూడా ఎవ్వరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది ప్రమాదంలో మ్యూజిక్ సెంటర్ కిటికీలు దెబ్బతిన్నాయి ప్రమాద సమాచారం తెలుసుకున్న దర్శి అగ్నిమాపక కేంద్ర సిబ్బంది హుటాహుటిన పొదిలికి వచ్చినప్పటికీ అప్పటికే స్థానికులు మంటలను ఆర్పడం జరిగింది. ఏదేమైనా అగ్ని ప్రమాదం వల్ల ఎటువంటి జన నష్టం సంభవించకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## అదుపుతప్పి లారీ కింద పడి యువకుడు మృతి





**కొమరోలు పెన్ పవర్ మే 30**

లారీ ని అధిగమించి ముందుకు సాగే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానినొకటి ఢీకొన్న సంఘటనలో అదుపుతప్పి ఒక యువకుడు లారీ కిందపడి మృతి చెందిన సంఘటన కొమరోలు మండలం ఎర్రపల్లి కాలనీ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. మదవపల్లి గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మదవపల్లి గ్రామానికి చెందిన బైరగాని నడిపి తిరుమలయ్య, రంగమ్మల కుమారుడు శ్రీకాంత్ (22)అనే యువకుడు తన మోటార్ బైక్ పై కొమరోలుకు వెళ్లి తిరిగి వస్తుండగా, ఎర్రపల్లె కాలనీ సమీపంలో ఎదురుగా వెళుతున్న లారీకి సైడ్ ఇవ్వవలసిందిగా హారన్ కొట్టాడు. దీనితో లారీ డ్రైవర్ వెనుక వస్తున్న మోటార్ బైకుకు సైడ్ ఇచ్చాడు. అయితే అదే సమయంలో వైయస్సార్ కడప జిల్లా బూరుగమానుపల్లె కు చెందిన బి .నారాయణ అనే వ్యక్తి తన మోటార్ బైక్ పై కొమరోలు వైపుకు వస్తుండగా, లారీ డ్రైవర్ తనకే సైడ్ ఇచ్చాడని భావించి ముందుకు తీసుకెళ్లాడు. అదే సమయంలో కొమరోలు వైపు నుంచి వస్తున్న శ్రీకాంత్ అనే యువకుని మోటర్ బైక్ను బూరుగమానుపల్లి కు చెందిన నారాయణ మోటార్ బైక్ ఢీకొన్నది. ఆ సంఘటనలో శ్రీకాంత్ అదుపుతప్పి లారీ కిందపడ్డాడు. లారీ చక్రాలు శ్రీకాంత్ నడుము, కాళ్లపై నుంచి వెళ్లాయి .దీనితో అతడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. బూరుగమాను పల్లికి చెందిన నారాయణ కూడా తీవ్రంగా గాయపడ్డాడు .ఆ మేరకు అతనిని 108 వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న కొమరోలు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. శ్రీకాంత్ లారీ కిందపడి మృతి చెందినట్లుగా సమాచారం అందడంతో మధవపల్లి , బ్రాహ్మణపల్లి, ఎర్రపల్లి గ్రామాల ప్రజలందరూ తండోపతండాలుగా సంఘటన స్థలానికి చేరుకున్నారు . దీనితో రోడ్డుపై ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది . ఎస్సై నాగరాజు ప్రజలకు సర్ది చెప్పి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు .మృతి చెందిన శ్రీకాంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై నాగరాజు తెలిపారు . మృతుడు శ్రీకాంత్ తన తల్లిదండ్రులకు ఏకైక కుమారుడు. అతనికి ఇటీవల వివాహ నిశ్చితార్థం కూడా జరిగిందని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో శ్రీకాంత్ అనే యువకుడు మృతి చెందడంతో అతని తల్లిదండ్రులు, బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. మధవ పల్లి గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 30**

ఒంగోలు శాసన సభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ తన కుటుంబ సభ్యులతో పాటు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తదితరులతో కలిసి తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు.

## టిబి రహిత గ్రామపంచాయతీగా కోవిలంపాడు

### అవార్డును అందుకున్న సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 30**

ఒంగోలు పట్టణంలోని ప్రకాశం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామ పంచాయతీని టిబి రహిత గ్రామపంచాయతీగా ఎన్నికైన సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి కి అందజేశారు. గతంలో జిల్లా వైద్య అధికారులు చేపట్టిన సర్వేలో కోవిలంపాడు గ్రామపంచాయతీలో ఎటువంటి టిబి కేసులు లేనందువలన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అవార్డును అందజేశారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఖాదర్ బీ బుజ్జి కి అభినందనలు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలి




**పొదిలి, పెన్ పవర్, మే 30**

గ్యాస్ సిలిండర్ వినియోగదారులు తగు జాగ్రత్తలను పాటించాలని పొదిలి కరుణ ఇండియన్ గ్యాస్ యాజమాన్యం కోరింది శుక్రవారం నాడు పొదిలిలో ఒక కూరలవిక్రయ కేంద్రంలో గ్యాస్ సిలిండర్ వేలి అగ్ని ప్రమాదం జరిగిన దృష్ట్యా ఇండియన్ గ్యాస్ యాజమాన్యం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది పొదిలి కూరల విక్రయ కేంద్రంలో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినప్పటికీ అక్కడే ఉన్నా సిలిండర్ రెగ్యులేటర్ ను సకాలంలో ఆపకపోవడం వల్ల మరియు నాణ్యత లేని పైప్ వినియోగించడం వల్ల మరియు తడి చేయకుండా పొడి పట్టని సిలిండర్ పై వేయడం వల్ల నిప్పు అంటుకొని ప్రమాదం జరిగిందని ఇండియన్ గ్యాస్ యాజమాన్యం తెలియజేసింది అందువల్ల గ్యాస్ సిలిండర్ వినియోగదారులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆయిల్ కంపెనీ కి చెందిన సురక్షితమైన సురక్ష పైపును మాత్రమే వాడాలని గ్యాస్ యాజమాన్యం సూచించింది అలాగే గ్యాస్ సిలిండర్ లీకేజీ వస్తుంటే, సిలిండర్ ను బయటపెట్టి గ్యాస్ ఏజెన్సీ కి గాని, డెలివరీ బాయ్ కి గాని సమాచారం అందించాలని గ్యాస్ ఏజెన్సీ కోరింది గ్యాస్ వినియోగదారులు ఎటువంటి ప్రమాదం సంభవించకుండా ఉండేందుకు ఖచ్చితమైన నియమాలను పాటించాలని కరుణ ఇండియన్ గ్యాస్ యాజమాన్యం కోరింది.

## కొమరోలు పట్టణంలో మరో రెండు రేషన్ షాపులు ఏర్పాటుకు ప్రతిపాదనలు -తాసిల్దార్ భాగ్యలక్ష్మి వెల్లడి

**కొమరోలు పెన్ పవర్ మే 30**

కొమరోలు మండలంలోని 26 చౌక ధరల దుకాణాల పరిధిలో 11,600 రేషన్ కార్డులు అమలులో ఉన్నాయని ,కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి తెలిపారు. ఎండియు వాహనాలు, ఆపరేటర్ల ద్వారా రేషన్ పంపిణీ జరుగుతున్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని, దీనితో గతంలో వలె డీలర్ల ద్వారా రేషన్ పంపిణీ చేసే విధానానికి శ్రీకారం చుట్టిందని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధానం జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నదని ఆమె పేర్కొన్నారు. కొమరోలు మండలంలో 26 చౌక ధరల దుకాణాలు ఉన్నాయన్నారు. వాటి పరిధిలో 11,600 రేషన్ కార్డులు అమలులో ఉన్నట్లుగా ఆమె చెప్పారు. కొమరోలు పట్టణంలో జనాభా పెరిగిపోయిందని అందువల్ల అమలులో ఉన్న రెండు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు పొందడంలో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లుగా విలేకరులు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా ,కొమరోలు పట్టణంలోని రెండు చౌక ధరల దుకాణాలను 4 దుకాణాలుగా విభజించేందుకు ప్రతిపాదనలు పంపించామని ఆమె చెప్పారు. డీలర్లు వినియోగదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం రేషన్ అందించాలని, చిల్లర సాకు చూపి ఎండియూ ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేశారనే ఆరోపణలు గతంలో వచ్చాయని ,అయితే డీలర్లు చిల్లర సమస్య ఏర్పడకుండా చూసుకోవాలని, అవసరమైతే షాపులలో క్యూ ఆర్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీఆర్వోలు వారి పరిధిలోని రేషన్ షాపులను తప్పనిసరిగా, తరచుగా తనిఖీ చేస్తూ వినియోగదారులకు సక్రమంగా రేషన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. యెలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రతి నెల 29 ,30 తేదీలలో తాము షాపులను తనిఖీ చేస్తామని, అంతేకాక తరచుగా తనతోపాటు సంబంధించిన అధికారులు కూడా తనిఖీ చేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల పై గల నమ్మకంతో నిత్యవసర వస్తువుల పంపిణీ బాధ్యతను వారికి అప్పగించిందని, అందువలన డీలర్లు రాష్ట్ర ప్రభుత్వ ఆశయాన్ని అమలు చేస్తూ ,తమపై రాష్ట్ర ప్రభుత్వం ఉంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తాసిల్దార్ డీలర్లను కోరారు.



# పొదిలిలో వివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రావణి వెంకటేశ్వర్లు



**పొదిలి, పెన్ పవర్, మే 30**

పొదిలిలో జరిగిన ఒక వివాహ వేడుకల్లో జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు పట్టణంలోని మంజునాథ కళ్యాణ మండపంలో శుక్రవారం నాడు జరిగిన మద్దుల గోపీనాథ్, సాహితి ల వివాహ వేడుకల్లో పాల్గొన్న వెంకటేశ్వర్లు వధూవరులను ఆశీర్వదించారు.

# సృష్టి ఆర్ట్ అకాడమీ కృషి అభినందనీయం

**- మండవ మురళీకృష్ణ**

**-విజయవంతంగా ముగిసిన వేసవి చిత్ర కళా శిబిరం**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 30**

బాల బాలికలు మొబైల్స్ బానిసలుగా బ్రతుకుతున్న ఈ రోజుల్లో వేసవి చిత్రాకళా శిబిరంలో వారి సమయాన్ని కేటాయించడం, అందుకు సృష్టి ఆర్ట్ అకాడమీ చేస్తున్న కృషి అభినందనీయం అని భవిష్యత్తులో వారి కార్యక్రమాలకు తన వంతు సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటానని ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీ కృష్ణ తెలిపారు. గత 35 రోజులుగా సృష్టి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి చిత్ర కళా శిబిరం ముగింపు వేడుకలను స్థానిక కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించినట్లు సృష్టి ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు డా. తిమ్మిరి రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా సృష్టి ఆర్ట్ అకాడమీ వారు విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం అని, ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రముఖుల తోడ్పాటు అందించడం అభినందనీయ అన్నారు.మంచిగా ఆసక్తిగా పెయింటింగ్ లో శిక్షణ పొందిన బాల చిత్రకారులను అభినందించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిధులను బత్తుల మంజు వాణి, తూనుగుంట నాగమణి, తిమ్మిరి శిరీష ఆధ్వర్యంలో సన్మానించి క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో చిత్రకారుడు ఏలూరి శేష బ్రహ్మం, గ్రంథాలయ కార్యదర్శి ఆదిలక్ష్మి, హ్యూమన్ రైట్స్ నేషనల్ డిప్యూటీ చైర్మన్ టి. భాను చందర్, మండవ సుబ్బారావు, ప్రముఖ కవి మంచికంటి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, మల్టీ ఆర్ట్స్ ఏజీ రాజకుమారి పాల్గొన్నారు.

# దళితుల హక్కులను కాపాడాలి

**తహసిల్దార్ వెంకటేశ్వరరావు**



**పుల్లల చెరువు పెన్ పవర్ మే 30**

దళితుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహసిల్దార్ కె వెంకటేశ్వరరావు అన్నారు.పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా పుల్లల చెరువు ఎస్సి కాలనీలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వరరావు పౌరుల హక్కుల గురించి వివరించారు. దళితుల హక్కులకు భంగం కలిగిస్తే ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు..దళితులపై ఎవరైనా అంటరానితనం,కుల వివక్ష వంటి ఏవైనా చర్యలకు పాల్పడుతున్న, వారు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే వాటి విషయంలో తగు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తం రెడ్డి విఆర్వో వసుంధరా దేవి,పోలీస్ కానిస్టేబుల్ చంద్రకళ, ఎస్సిపాలెం వాసులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డుల కొరకు దరఖాస్తు స్వీకరణ

## అవగాహన కల్పించిన తాహాసిల్దార్ వెంకటేశ్వర్లు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 30**

కౌలుకు భూమి తీసుకొని సాగు చేసేటటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా గ్రామ రెవిన్యూ అధికారి దగ్గర కౌలు కార్డుకు దరఖాస్తు చేసుకొని కౌలు కార్డు తీసుకోవాలని మండల తాహాసిల్దార్ పి. వెంకటేశ్వర్లు తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో పంట సాగుదారు హక్కు పత్రం ( కౌలు కార్డులు ) పై గ్రామ రెవిన్యూ అధికారులకు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు మండల తాహాసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సంవత్సరము చంద్రశేఖరపురం మండలానికి 1012 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు (సిసిఆర్సి కార్డ్స్) ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి టార్గెట్ ఇవ్వటం జరిగిందని తెలిపారు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు మీ గ్రామరెవెన్యూ పరిధిలోని గ్రామలలో కౌలు రైతులకు మరియు భూ యజమానులకు అవగాహన కల్పించవలెనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ కౌలుకు పొలం తీసుకొని సాగు చేసేటటువంటి రైతులు కౌలు కార్డు తీసుకోవడం వలన కలుగు ప్రయోజనాలను గురించి రైతులకు తెలియజేయాలని సూచించారు పంట రుణము ప్రభుత్వం వారు అందించే పంటల బీమా, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ శాఖ నుండి వచ్చేటటువంటి రాయితీలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టముకు గల రాయితీలు పొందుటకు తప్పనిసరిగా కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం ఉండవలెనని తెలిపారు, పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వడం వలన భూమి యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు కౌలు రైతులకు పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని తెలిపారు దేవాదాయ భూములకు కూడా పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వవచ్చునని తెలియజేశారు ప్రతి రైతు సేవా కేంద్రానికి కనీసం 70 మంది కౌలు రైతులను గుర్తించి పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియజేశారు మండలంలోని కౌలుకు సాగు చేసేటటువంటి రైతులందరూ మీ గ్రామ రెవిన్యూ అధికారి లేదా రైతు సేవా కేంద్రం లోని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు సంప్రదించి పంట సాగు హక్కు పత్రం తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కె. పద్మనాభం , వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, మండలంలోని అందరు రెవిన్యూ అధికారులు మరియు గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

# టిబి రహిత భారత దేశం లక్ష్యం

**- పోస్టర్లను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 30**

క్షయవ్యాధి సంభవం, మరణాల రేటుపై గణనీయమైన ప్రభావాన్ని చూపే లక్ష్యంతో, అన్ని రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లో ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్‌ను విస్తరిస్తోందని, టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా, టిబి భారం ఎక్కువగా ఉన్న గ్రామ లపై దృష్టి సారించడానికి ఒక క్రమానుగత విధానాన్ని అవలంబించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ అన్నారు. శుక్ర వారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్సు హాల్ నందు టి.బి.ఫోరమ్, టి.బి. ముక్తి భారత్ అభినయన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టి.బి.ముక్తి భారత్ అభియాన్ వాల్ పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భముగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ మధుమేహ వ్యాధిగ్రస్తులు, పోషకాహార లోపం ఉన్నవారు, ధూమపానం చేసేవారు, మద్యపానం చేసేవారు, గతంలో టిబి ఉన్నవారు, వారి దగ్గరి పరిచయస్తులపై టిబి స్క్రీనింగ్ దృష్టి పెట్టాలన్నారు. 2023 లో ప్రకాశం జిల్లాలో టిబి రహిత పంచాయతీగా గుర్తించిన ఏడు పంచాయితీలకు కాంస్య విగ్రహము, 2024 సంవత్సరంలో సిల్వర్ విగ్రహములను ఏడు పంచాయితీలకు సంయుక్త కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు. మిగిలిన 65 పంచాయితీలకు కాంస్య బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టి.బి.వ్యాధిపై అనుమానం ఉన్న ప్రజలందరూ టి.బి. స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తద్వారా టి.బి.రహిత సమాజాన్ని నిర్మించాలని తెలిపారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ టిబి వ్యాధిని నిర్మూలించడం అందరి బాధ్యత అని టిబి సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. టిబి వ్యాధిని నిర్మూలించడంలో పంచాయతీ రాజ్, పిడి-డిఆర్‌డిఎ, పిడి-మెప్మా వంటి అన్ని ఇతర శాఖల అధికారులు సహాయ సహకారాలు తీసుకొనవాలని తెలిపారు. ఈ కార్యక్రములో జిజిహెచ్ ఉపిరితిత్తుల విభాగం అధిపతి డాక్టర్ రంజిత్ బాషా, ఆస్టర్ రమేష్ ఆసుపత్రి ఉపిరితిత్తుల విభాగం అధిపతి డాక్టర్ జహంగీర్ సుల్తాన్, గ్రామ సర్పంచులు,జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలకు ఉండాల్సిన 10 విలువైన లక్షణాలు ఉండాలి

## అప్పుడే సమాజంలో గౌరవప్రదం పి.శివ మల్లారెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మే 30**

ప్రతి విద్యార్థిని, విద్యార్థిలో పది లక్షణాలుండలని, వాటిని అలవర్చుకోవాలని అప్పుడే సమాజంలో గౌరవప్రధమైనం జీవితం గడపగలదని పేర్కొన్నారు. ఇవి పిన్న వయసునుంచే తల్లిదండ్రులు , గురువులు అలవర్చుకునేలా తీర్చిదిద్దాలని తెలిపారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొని పిల్లల కు బోధించారు. ఆయన ప్రసంగకొనసాగిస్తూ గౌరవం, సంస్కృతి: పెద్దల పట్ల గౌరవం, మంచి సంస్కృతి పిల్లలను కుటుంబానికి గర్వకారణంగా మారుస్తాయని. ఈ గుణమే వారిని సమాజంలో ఆదర్శంగా నిలబెడుతుందన్నారు. సత్యం - నిజాయితీ: సత్యం మాట్లాడుతూ.. నిజాయితీని అనుసరించే పిల్లలు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడమే కాదు ఇతరుల నమ్మకాన్ని కూడా గెలుచుకుంటారన్నారు. జ్ఞానం కోసం తీరని దాహం: కొత్త విషయాలు నేర్చుకోవడంలో, చదువుకోవడంలో ఆసక్తి ఉన్న పిల్లలు జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకుంటారని. జ్ఞానం కోసం తపన వారి భవిష్యత్తును ఉజ్వలంగా చేస్తుందని. ధైర్యం- ఓర్పు: క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యం ప్రదర్శించడం.. ఓర్పును కలిగి ఉండడం వల్ల పిల్లలు ప్రతి సవాలును ఎదుర్కోగలుగుతారన్నారు. న్యాయం - వివేకం: ఏది సరైనది.. ఏది తప్పు.. అంటే తప్పు ఒప్పుల మధ్య తేడాను గుర్తించే సామర్థ్యం, న్యాయం అన్యాయం అనే భావన పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుందనిపేర్కొన్నారు. సమాజానికి మేలు చేసేవారిగా ఈ లక్షణాలు తీర్చిదిద్దుతాయి. మధురమైన ప్రసంగం: మధురంగా ??మాట్లాడే కళ పిల్లల వ్యక్తిత్వాన్ని ఆకర్షణీయంగా చేస్తుందని. ఈ గుణం సంబంధాలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. మనస్సాక్షి- కృషి: సమయానికి తమ బాధ్యతలను నిర్వర్తించి, కష్టపడి పనిచేసే పిల్లలు కుటుంబానికి , సమాజానికి ఒక ఉదాహరణగా మారతారన్నారు .దయ- సానుభూతి: ఇతరులకు సహాయం చేయడం, దయగా ఉండటం వల్ల పిల్లలు సమాజంలో గౌరవం పొందుతారని. ఈ గుణం వారి హృదయాన్ని విశాలం చేస్తుందనిపేర్కొన్నారు.క్రమశిక్షణ %--% సమయపాలన: క్రమశిక్షణ, సమయపాలన పాటించే పిల్లలు తమ లక్ష్యాలను సులభంగా సాధించి జీవితంలో విజయం సాధిస్తారనితెలుపుతూ .నైతిక విలువలు- సహనం: మతపరమైన, నైతిక విలువలను, ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సహనం కలిగి ఉండడం అనే గుణం వలన పిల్లలు బలమైన స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నవారుగా ఎదుగుతారని శివమల్లారెడ్డి ఉద్భోధించ్చారు. ఈకార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి, రామిరెడ్డి నిత్యసాయి తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా అనివేటి మండప నిర్మాణ పనులు





**కందుకూరు పెన్ పవర్, మే 30**

కందుకూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న అన్వేటి మండప నిర్మాణ పనులు వేగవంతంగా చేస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు కొడాలి కోటేశ్వరరావు, శిల్పి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం అనివేటి మండపంలో యాలిస్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనివేటి మండప నిర్మాణ పనులు నిరంతరాయంగా వేగవంతంగా చేస్తున్నట్లు తెలిపారు.

# జూన్ 3న డిఎస్సి మోడల్ పరీక్ష జెవికెఎస్ ప్రసాద్



**మాచర్ల, పెన్ పవర్ మే 30**

పట్టణంలోని క్రిష్ణవేణి జూనియర్ కాలేజీ అవరణలో జూన్ 3వ తేదిన డిఎస్సి మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు అన విజ్ఞాన వేదిక ప్రతినిధి జెవికెఎస్ ప్రసాద్ తెలిపారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డివైఎఫ్, ఎస్ఎఫ్, యుటిఎఫ్, జెవివి సంఘాలు సంయుక్తంగా డిఎస్సి పరీక్ష వ్రాసే అభ్యర్థుల కోరకు మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇటువంటి పరీక్షల వ్రాయటం వలన డిఎస్సి అభ్యర్ధులకు వారు ఎంత వరకు ప్రిపరేషన్ అయినారు అనే అంశం వారికి అవగాహన ఉంటుందన్నారు. డిఎస్సి అభ్యర్థులో అసక్తి ఉన్న వారు ముందుగానే 9491218777, 8841151692, 7993100626డు ఫోను చేసి రూ. 50 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ మోడల్ టెస్ట్ డిఎస్సి అభ్యర్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్ధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## జగన్ సంకుచిత మనస్తత్వం వల్లే

# పేదలు గృహయోగానికి దూరమయ్యారు

### పేదలకు సొంతిళ్లు లేకుండా చేసి, 5 ఏళ్లు వారిని ఏడిపించిన ఘనత జగన్ దే.

### టిడ్కో గృహాలు పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 30:**

జగన్మోహన్ రెడ్డి అసూయ, దుగ్ధ ఇళ్లులేని నిరుపేదలకు శాపంగా మారిందని, చంద్రబాబు 2014-19లో నిర్మించిన టిడ్కో ఇళ్లలో చిన్నచిన్న పనులు చేయించి పేదలకు ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వానికి మనసురాలేదని మాజీమంత్రి , శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణ శివారులోని ఎన్టీఆర్ నగర్ టిడ్కో సముదాయంలో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థ లబ్ధిదారులకు అందించాల్సిన సీలింగ్ ఫ్యాన్ల పంపిణీ ప్రారంభించిన మాజీమంత్రి, గృహస్తులకు ఫ్యాన్లు అందించి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. పేదలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, వారిని ఒక ఇంటివారిని చేయాలన్న సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల భాగస్వామ్యంతో 2014-19లో టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. టీడీపీ హాయాంలోనే ఇళ్ల నిర్మాణం 80 నుంచి 90 శాతం వరకు పూర్తైందని, రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మౌలికవసతుల కల్పన పనులే నిలిచిపోయాయన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబు కట్టించిన ఇళ్లు పేదలకు ఇస్తే, తనకేమి ప్రయోజనమని భావించి బంగారం లాంటి ఇళ్లను పాడు పెట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబుకు, టీడీపీకి పేరొస్తుందన్న దుగ్ధ, అసూయతోనే జగన్ పేదలను 5 ఏళ్లపాటు ఏడిపించాడన్నారు. నివాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించకుండా ఇళ్లను పాడుపెట్టింది కాక, తన పార్టీ రంగులేయించి, తానే నిర్మించినట్టు జగన్ గొప్పలు చెప్పుకున్నాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ఇళ్లనిర్మాణపనులు చేసిన కాంట్రాక్టర్లకు వైసీపీప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో వారు చేస్తున్న పనులు కూడా ఆపేశారన్నారు. దాంతో నిర్మాణదశ పూర్తై, నివాసానికి సిద్ధంగా ఉన్న లక్షల ఇళ్లు దయ్యాలకు ఆవాసాలుగా మారి నిరుపయోగంగా మారిపోయాయని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ విపరీత మనస్తత్వానికి ఇదొక నిదర్శనమని, దానివల్లే ఎంతోమంది ఇళ్లులేని పేదలు నివాసయోగానికి దూరమై 5 ఏళ్లు ఎన్నో బాధలు పడ్డారన్నారు. అహంకారం, నిర్లక్ష్యంతో వ్యవహరించబట్టే 2024 ఎన్నికల్లో జగన్ ను, ఆయన పార్టీని ప్రజలు శాశ్వతంగా సాగనంపారని ప్రత్తిపాటి తెలిపారు. వీధిదీపాలు వెలగడం లేదని, రోడ్లమరమ్మతులు చేయాలని, రోడ్లపక్కన ఉన్న పిచ్చిమొక్కల్ని తొలగించాలని టిడ్కో లబ్ధిదారులు తెలియచేయడంతో, ప్రత్తిపాటి అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యల్ని పరిష్కరించాలని ఆదేశించారు. ఇళ్లలో నివాసముండే వారికి ఏ ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు షేక్ టిడీపీ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమాల రవి, జంగా సుజాత, జంగా వినాయకరావు, టీడీపీ నాయకులు, తదితరులున్నారు.

# అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

### బత్తుల శామ్యూల్ బాపట్ల జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు





**చీరాల, పెన్ పవర్, మే 30**

అర్హులైన నిరూపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని బాపట్ల జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ అన్నారు. చీరాల లోని ఏఐటీయూసి కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా అర్హులైన నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం ఇస్తామని అన్నారని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్నదని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలని అన్నారు. జూన్ నెల రెండవ తేదిన ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరితో కలిసి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. చీరాల నియోజక వర్గం లో ఇండ్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని, వారికి అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను ఇచ్చి ప్రతి ఒక్కరి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని అన్నారు. ధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు మేడా వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. గూడు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు స్థలం కేటాయించి గృహాల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని అన్నారు. గృహాల మంజూరు కోసం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం కోసం జూన్ నెల రెండవ తేదిన సీపీఐ ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్ బాబు, చీరాల మండల కార్యదర్శి కె వీరాంజనేయులు, వేటపాలెం మండల కార్యదర్శి బి వేంకటేశ్వర రెడ్డి, సీపీఐ శాఖా సెక్రటరీలు ఎం సాంబశివరావు, జి దుర్గా ప్రసాద్, ఏ నాగమణి, పి రమేష్, బి లీలా సుఖేశ్వరరావు, యు రామమోహన్ రావు, పి నాగమణి, సీపీఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే

### ప్రజా సంఘాల ఆరోపణ -జాంఢ్రపేటలో సజ్జా వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ




**చీరాల, పెన్ పవర్ , మే 30**

అటవీ ఖనిజ సంపదను విదేశీ కంపెనీలకు దోచి పెట్టడం కోసం దేశ పౌరులను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా హత్యలు చేస్తోందని అందులో భాగమే సజ్జా వెంకట నాగేశ్వరరావు హత్య చేయబడ్డారని అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు బొప్పుడి అంజమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం చీరాల మండలం జాండ్రపేట గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణమండపం ప్రాంగణంలో కుటుంబ సభ్యులు, అమరుల బంధుమిత్రుల సంఘం ఆధ్వర్యంలో వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ నిర్వహించారు. అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు అంజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాగేశ్వరరావు సోదరుడు సజ్జా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మా సోదరుడు విద్యాభ్యాసం చేస్తూనే రాడికల్ ఉద్యమం పట్ల ఆకర్షితుడై ప్రజల కోసం ఉద్యమంలోకి వెళ్లిపోయాడని, ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసం పోరాడి ప్రాణత్యాగం చేశాడని అందుకు తోబుట్టువులుగా గర్వపడుతున్నామని తెలిపారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు కొండారెడ్డి మాట్లాడుతూ లక్షలాది కోట్ల విలువైన అటవీ ఖనిజ సంపదలను నిరంతరం కాపాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీలను వారికి మద్దతిస్తున్న మావోయిస్టులను ఎదురు కాల్పులు పేరుతో హత్యలు చేస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో దేశంలో మారణకాండ కు తెరలేపిందన్నారు.

పౌర హక్కుల సంఘం చిలుకా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక ప్రక్క శత్రుదేశములతో చర్చలు జరుగుతూనే మరోవైపు దేశ సంపదలను దోచుకోవడానికి అడ్డుగా నిలిచిన దేశ పౌరులను వేటాడి చంపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాడ్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు పేరుతో మావోయిస్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు, సజ్జా వెంకట నాగేశ్వరరావు, లలిత, విజయలక్ష్మి, రాకేష్ తోసహా 28 మందిని పైశాచికంగా హత్య చేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వం 1,27,000 చెట్లు తొలగించడానికి పర్యావరణ అనుమతులు మంజూరు చేయటం అందులో భాగమేనని ఆయన పేర్కొన్నారు. విరసం నేత అరసవల్లి కృష్ణ మాట్లాడుతూ, నాటి పీపుల్స్ వార్ పార్టీ చేసిన భూ పోరాటాల ఫలితంగానే బడుగు బలహీన వర్గాల ప్రజలకు భూమి పంపిణీ జరిగిందని, బడుగు బలహీన వర్గాల ప్రజలపై జరిగిన మారణకాండలను అదుపు చేయగలిగామని దేశ సంపదలను సమానంగా పంపిణీ చేయటనికి ప్రజలను చైతన్యం చేసిన మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. హైకోర్టు న్యాయవాది యూ.డి.భీమ్ రావు మాట్లాడుతూ ఎదురు కాల్పులు పేరుతో చంపబడిన దేశ పౌరుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు ఇప్పించాలని అత్యున్నత న్యాయస్థానను ఆశ్రయించినప్పటికీ, కనీసం కుటుంబ సభ్యులకు మరణించిన వారి చివరి చూపు చూడడానికి కూడా అవకాశం ఇవ్వనంత నిరంకుశత్వంగా రాజ్యం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యం తో పాటు న్యాయవ్యవస్థపై కూడా పౌరుల హక్కుల కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధి శీలం రవికుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించడమే అర్బన్ నక్సలైట్, మావోయిస్టు అయితే మేము మావోయిస్టు అని చెప్పుకోవడానికి వినపడబోమని నిరంతరం ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా కలం వినిపిస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షులు దేవన వీర నాగేశ్వరరావు మాట్లాడుతూ, సజ్జా వెంకట నాగేశ్వరరావు మృతదేహం తీసుకురావడానికి చత్తీస్గడ్ వెళ్లిన అతని కుటుంబ సభ్యులు బండారు కనక సుందరం, సజ్జా శ్రీనివాసరావు లతోపాటు తాను కూడా వెళ్లడం జరిగిందని, మృతదేహాలు అప్పగించని చత్తీస్గడ్ ప్రభుత్వం తమను ఐదు రోజులపాటు మానసికంగా వేధింపులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఫెడరేషన్ఉం టుకూరి వెంకటేశ్వర్లు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మేకల ప్రసాద్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు వై. వెంకటేశ్వర్లు, నిర్బంధ వ్యతిరేక పోరాట కమిటీ రవిచంద్ర, ప్రొఫెసర్ కారుమంచి విజయ కుమార్, భారత్ బచావో నవజ్యోతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. సంస్మరణ సభ ఆసాంతం భావోద్వేగాలకు లోనై జరిగిన ప్రసంగాలు సబికులను ఆలోచింపచేసాయి. వందలాది మంది ప్రజలు ఈ సభలో పాల్గొని సజ్జా వెంకట నాగేశ్వరరావుకు ఘన నివాళులర్పించారు.



# కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ కు పూర్వవైభవం కల్పించడమే లక్ష్యం






**పెన్ పవర్ ప్రతినిధితో కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ నూతన ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు.**

**కొమరోలు పెన్ పవర్ మే 30.**

కొమరోలు లోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వవైభవం కల్పించడం లక్ష్యంగా అందరి సహకారంతో కృషి చేస్తానని నూతన ప్రధానోపాధ్యాయులు తల్లూరి శివ నాగేశ్వరరావు పేర్కొన్నారు .కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ ఏప్రిల్ 30న పదవి విరమణ చేసిన కొర్ర కాశయ్య స్థానంలో ఉలవపాడు ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న శివ నాగేశ్వరరావును కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ కు ప్రధానోపాధ్యాయునిగా జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోటి కిరణ్ కుమార్ నియమించారు .ఆ మేరకు ఆయన ఈ నెల 18 తేదీన ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం పెన్ పవర్ ప్రతినిధి నూతన హెచ్ఎం శివ నాగేశ్వరరావును కలిసి ప్రభుత్వ పాఠశాల పూర్వ వైభవం పరిస్థితిని, గత రెండేళ్లుగా దిగజారిపోయిన పరిస్థితిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. గతంలో పనిచేసిన అనేకమంది ప్రధానోపాధ్యాయులు దాతల సహకారంతో పాఠశాలను అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపించారని, అయితే గత రెండేళ్లుగా పాఠశాల అభివృద్ధి తిరోగమనంలో పయనిస్తూ, పాఠశాల పేరు ప్రఖ్యాతలు దిగజారిపోయాయని తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు చేస్తున్న ఆరోపణలు, ఆవేదనను నూతన హెచ్ఎం కు వివరించారు. పాఠశాలలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులు విద్యాబోధనకు స్వసి చెప్పి, అవినీతి అక్రమాలకు పాల్పడినట్లుగా ఆరోపణ వచ్చాయని, అంతేకాక ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 144 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 84 మంది ఫెయిలయ్యారని, వారిలో 81 మంది గణితం సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో పాఠశాలపై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లిందని వివరించారు .అనంతరం నూతన ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల పూర్వ వైభవాన్ని, ప్రస్తుత పరిస్థితులను తాను అవగాహన చేసుకుంటున్నానని, పాఠశాల పున ప్రారంభం కాగానే పాఠశాల అభివృద్ధికి ,విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఐదు మంది ఉపాధ్యాయులు బదిలీలపై వెళ్లనున్నారని ,అంతేగాక మరో నలుగురు బదిలీల కొరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కొత్త ఉపాధ్యాయులు చేరిన వెంటనే సమావేశాలు ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థికి తీసుకోవలసిన చర్యలపై, నాలికలపై సమీక్ష చేస్తామని అన్నారు .పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితోపాటు గ్రామ పెద్దలు ,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యావేత్తల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేసి పాఠశాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని, విద్యార్థులకు వాటి తల్లిదండ్రులకు పాఠశాలపై పూర్తి నమ్మకం కలిగే విధంగా కృషి చేస్తానని శివ నాగేశ్వరరావు వివరించారు. ఈ నెలలో జరిగిన పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 30**

యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్,ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం సాయంత్రం విజయవాడ ఏపీ సచివాలయంలోని సి.ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జిల్లా కలెక్టర్లతో వర్చువల్ గా సమావేశమై యోగాంధ్ర -2025 క్యాంపెయిన్, పీఎం సూర్య ఘర్ అమలు, వివిధ ప్రభుత్వ పథకాల సేవల పట్ల ప్రజా స్పందనలు వంటి అంశాల పై సమీక్షించి దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 2. 20 కోట్ల మంది ప్రజలను యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలని, జూన్, 21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో లక్ష ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రముఖ పర్యాటక ప్రదేశాలు, ఆధ్యాత్మిక కేంద్రాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగాంధ్ర పోటీలు నిర్వహించాలన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం అనంతరం కూడా యోగాను ప్రతీ ఒక్కరూ కొనసాగించేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం యోగాంధ్ర -2025 క్యాంపెయిన్ విజయవంతం చేయడంతో పాటు యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్, ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే యోగ పై ర్యాలీలు, కాంపిటీషన్స్ నిర్వహిస్తూ యోగ పై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి జిల్లా కు కేటాయించిన పీఎం సూర్య ఘర్ లక్ష్యాలని పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చుపాలన్నారు. విద్యుత్, ఇసుక, ఎన్టిఆర్ వైద్య సేవలు, దేవాలయాలలో మౌలిక సదుపాయాలు, మునిసిపల్ సేవలపై వచ్చిన ప్రజా స్పందనలపై సిఎస్ సమీక్షిస్తూ, ప్రభుత్వ ప్రధకాల అమలు తీరుపై వచ్చే ప్రజా స్పందనలపై తేలికగా తీసుకోకుండా జిల్లా కలెక్టర్లు సమీక్ష చేసి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు.

ఒంగోలు కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, హౌసింగ్, డిఆర్డిఎ, మెప్మా పిడీలు శ్రీనివాస ప్రసాద్, నారాయణ, శ్రీహరి, విద్యుత్ శాఖ ఎస్.ఈ వెంకటేశ్వర రావు, సెట్నల్ సిఈఓ శ్రీమన్నారాయణ, డివిస్ డిఓ రాజేశ్వరి, డివ్యాంగుల శాఖ ఏడి అర్చన తదితరులు పాల్గొన్నారు. అంతకముందు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, సంబంధిత అధికారులతో సమావేశమై జిల్లాలో జరుగుచున్న యోగాంధ్ర -2025 క్యాంపెయిన్, పీఎం సూర్య ఘర్ లక్ష్యాల పురోగతిపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

## మహానాడు సభకు భారీగా తరలిన టీడీపీ శ్రేణులు

**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 29**

కడప నగరంలో జరుగుతున్న పసుపు పండుగ టీడీపీ మహానాడు కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపు మేరకు మండలంలోని పోకూరు గ్రామ నుంచి తేదేపా పార్టీ నాయకులు నవులూరి సుబ్బానాయుడు ఆద్వర్యంలో టీడీపీ శ్రేణులు గురువారం భారీగా బయలు దేరి వెళ్లారు. ఇలాంటి విశిష్ట సందర్భానికి పోకూరు గ్రామం నుంచి బస్సు లో ప్రయాణం ఆకర్షణీయమైంది. తేదేపా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు నినాదాలతో కేరింతలతో ప్రతి కార్యకర్త ముఖంలో ఆత్మవిశ్వాసం పార్టీ పట్ల నిబద్దత వెల్లివిరిసింది. పార్టీ నాయకులు నవులూరి సుబ్బానాయుడు పార్టీ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోకూరు తేదేపా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# రమాదేవి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**ఆమ్ ఆద్మీ నేత నేతిమహేశ్వరరావు**





**కందుకూరు పెన్ పవర్, మే 30**

రమాదేవి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఆమ్ ఆద్మీ నేత నేతి మహేశ్వరరావు అన్నారు. కామ్రేడ్ నూతలపాటి వెంకటేశ్వర్లు సతీమణి కామ్రేడ్ రమాదేవి మరణం సందర్భంగా అమ్ ఆద్మీ పార్టీ కందుకూరు నియోజకవర్గం కన్వీనర్ నేతి మహేశ్వర రావు అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతి మహేశ్వర రావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో ఒకవైపు సంపాదించే వయసులో సంపాదన పోవడంతో పాటు సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రజలకు సేవ చేసే పరిస్థితి ఉంటుంది కాబట్టి అలాంటి పరిస్థితులలో ప్రజా ఉద్యమాలు ముందుకు సాగాలి అంటే ఆ ఇంటి ఇల్లాలు మద్దతు ఎంతో అవసరం అని అన్నారు.కామ్రేడ్ నూతల పార్టీ వెంకటేశ్వర్లు కి ఎల్లవేళలా అండగా ఉండటంతో పాటు ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం పెట్టే అమ్మలాంటి మనసున్న కామ్రేడ్ రమాదేవి తన మరణం తర్వాత కూడా తన పార్థీవదేహాన్ని నిరుపయోగం కాకుండా ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు దానం చేయడం అంటే మరణం తర్వాత కూడా సమాజ సేవ కోసం ఆలోచించిన గొప్ప మనసు ఉన్న అమ్మ అని అన్నారు. కందుకూరు నియోజకవర్గం లో మరణించిన తర్వాత కూడా ఉపయోగపడాలి అన్న తత్వాన్ని మొదలుపెట్టిన కామ్రేడ్ రమాదేవి అమ్మ స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అని పిలుపునివ్వచ్చారు. మరణం తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలన్న ఆలోచన కమ్యూనిజమని అలాంటి కమ్యూనిజం కుటుంబం అయిన నూతలపాటి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. సిపిఎం నాయకులు జీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తలుగా మా అందరినీ కన్నబిడ్డల చూసుకొని కడుపునిండా అన్నం పెట్టి పంపే కామ్రేడ్ రమాదేవి మృతి మా పార్టీకి తీరని లోటు అని అన్నారు. విశ్రాంత ఉద్యోగి మాజీ పిడిఎస్యు నాయకులు బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతల పార్టీ వారి కుటుంబం ప్రజల కోసమే ప్రజల సేవ కోసమే బతికిన కుటుంబం అలాంటి కుటుంబాన్ని కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవిస్తారు అని అన్నారు. ఇంటికొచ్చిన ప్రతి ఒక్కరికి కడుపునిండా అన్నం పెట్టే కామ్రేడ్ రమాదేవి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి కమ్యూనిస్టు రాష్ట్రస్థాయి సీనియర్ నాయకులు కందుకూరు నియోజకవర్గం మండలాధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పౌర సమాజ నేతలు పేద ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఒంగోలు.. వై.పాలెం నూతన వసతి గృహాల నిర్మాణం పూర్తి చేయాలి

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 30**

ఒంగోలు,యర్రగొండపాలెంలో నూతన వసతి గృహాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సోషల్ వెల్ఫేర్ అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు.శుక్రవారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభించేనాటికి జిల్లాలోని ఎస్సి సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభించేనాటికి జిల్లాలోని ఎస్సి సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడా పెండింగ్ లేకుండా అన్ని వసతి గృహాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూ.143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.

## రబీ రైతుల భీమా పై తప్పుడు నివేదిక - భీమా కంపెనీతో మండల ఎ.ఓ. లాలూచీ పడ్డారంటూ రైతుల ఆరోపణ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 30**

రబీ రైతుల భీమా పై తప్పుడు నివేదికను సమర్పించిన అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వరరావు పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కొండేపి నియోజకవర్గంలోని వేమవరం,రామచంద్రపురం, కూచిపూడి గ్రామ రైతులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వ్యవసాయ శాఖ జె.డి.ను కలిసి వినతి పత్రంను అందజేశారు. రైతుల సమాచారం మేరకు:- వేమవారం గ్రామంలోని రబ్బీ శనగ,మిర్చి సాగు రైతులు సుమారు 250 నుండి 300 మంది వ్యవసాయ సాగుకు ఐసీఐసీఐ లోమ్బార్డ్ లో భీమా కోసం మీ సేవ ద్వారా డబ్బులు చెల్లించమని రైతులు అన్నారు.ఈ ఏడాది శనగ,మిర్చి సాగు



పై సరిగా దిగుబడులు రాలేదని రైతులు వాపోయారు.ఎకరాకు ఒకటిన్నర కింట దిగుబడి అందితే మండల అగ్రికల్చర్ ఏవో ఆరు కింటాలు దిగుబడి అయినట్టు తప్పుడు నివేదికను సమర్పించడంతో బీమా డబ్బులు కోల్పోయామని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.మర్రిపూడి మండలం లో వర్షాలు లేవన్నారు. 2024-2025 రబీ సీజన్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రబీ కరువు మండలాల జాబితాలలో మరిపూడి మండలం అతి తీవ్ర కరువు మండలంగా ప్రకటించిందని రైతులు తెలిపారు.ఈ విషయం పై కలెక్టర్ కార్యాలయంలోని వ్యవసాయ శాఖ జె డి శ్రీనివాసులు ను కలిసి అర్జీ ను సమర్పించడం జరిగిందని రైతులు తెలిపారు. దీంతో జె డి శ్రీనివాసులు స్పందించి దీనిపై పూర్తి విచారణ చేపట్టి కారకులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు వెనుతిరిగారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## బాపట్ల ప్రజలు జూన్ 1 నుండి రేషన్ దుకాణాల వద్దే బియ్యం, సరుకులు తీసుకోవాలి

### దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే బియ్యం,సరుకులు

### బాపట్ల తహసీల్దార్ సలీమా



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 30**

బాపట్ల మండలంలోని రేషన్ కార్డుదారులు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల వద్ద సరుకులు తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ సలీమా తెలిపారు. డీలర్లు రేషన్ కోసం వచ్చే కార్డుదారులను క్యూలో నుంచో పెట్టవద్దని సూచించారు. సరుకులు ఇచ్చిన అనంతరం రసీదులు వెంటనే ఇవ్వాలని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు డీలర్లు ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇస్తారని చెప్పారు.ఇకపై ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎవరైనా వారం రోజుల లోపల, అంటే 1వ తేదీ నుంచి 15వ తేదీ మధ్య ఎప్పుడైనా వెళ్లి రేషన్ తీసుకోవచ్చు అని తహసీల్దార్ సలీమా తెలిపారు.

## మహానాడు ఘన విజయం వెనుక ప్రత్తిపాటి హస్తం ఉందనడంలో ఏమాత్రం సందేహం లేదు

### క్రమశిక్షణతో చేయి చేయి కలిపితేనే ఘనవిజయం సాధ్యం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 30:**

జన సమీకరణలో భాగంగా రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జిగా వ్యవహరించిన మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, ప్రతిపాటి పుల్లారావు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి అయిన చామర్తి జగన్మోహన్ రాజు తో కలిసి జన సమీకరణకు ఏర్పాట్లను పర్యవేక్షించారుపర్యవేక్షణలో భాగంగా ప్రత్తిపాటి ఆదేశాలతో జి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు నందలూరు మండలం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అయిన షేక్ కరిముల్లా రాజంపేట రూరల్ మండలం చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన ఐ టీడీపీ నాయకులు మారెళ్ళ అప్పారావు వీరబల్లి మండలం), లీగల్ సెల్ నాయకులు ఎమ్ వెంకటరావు సుండుపల్లి మండలం, చిలకలూరిపేట పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్.సిద్దవటం మండలం.సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మురుకొండ మల్లిబాబు రాజంపేట అర్బన్, క్లస్టర్ ఇంచార్జ్ అయిన ముల్లా కరీముల్లా ఒంటిమిట్ట మండలం మొత్తం ఎడుగురిని ఆరు మండలాలకు ఒక్కరిని అర్బన్ ఇంచార్జ్ లుగా నియమించి స్థానిక నాయకులను సమన్వయం చేసుకుంటూ ఒక్క రాజంపేట నియోజకవర్గం నుండే ముప్పై అయిదు వేలకు పైగా జన సమీకరణ చెయ్యడంలోప్రత్తిపాటి పుల్లారావు కృషి ఎనలేనిదనీ మహానాడు కు వెళ్ళిన టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

## వైసీపీ పాలనలో జరిగిన నాసిరక పనులపై విజిలెన్స్ విచారణ జరిపించండి జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్**

ప్రజాధనం దోచుకోవడం అతిపెద్ద నేరం మాత్రమే కాదు ... మహాపాపం కూడా అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్లు దోచుకున్న ఎవర్నీ వదలొద్దు నాడు వైసీపీ నేతల పాపం నేడు ప్రజలకు ప్రమాదకరంగా మారిందినాణ్యతలేని పనులు చేసిన కాంట్రాక్టర్లపై వారికి సహకరించిన అధికారులపై , క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థ పై సైతం చట్టప్రకారం క్రిమినల్ కేసులు పెట్టాలి. పారదర్శకత , జవాబుదారీ తనంతో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాల్సిన గురుతర బాధ్యత అధికారులు, పాలకులపై ఉంది. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు అధికారులు, క్వాలిటీ కంట్రోల్ వారు , స్థానిక కూటమి నేతలు పర్యవేక్షించాలి... నాణ్యతాప్రమాణాల్లో రాజీ పడకుండా పనుల నిర్మాణం జరగాలి. గత పాలకుల అవినీతి పనులపై విజిలెన్స్ విచారణ జరిపించాలని శుక్రవారం గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాస్ కు వినతిపత్రం ఇచ్చిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కమీషనర్ ను కలిసిన వారిలో జనసేన నగర నాయకులు మెహబుబ్ బాషా , కోలా అంజి , పడిసపోగు రమేష్ , నందూరి స్వామి , మహేష్ తదితరులు.



# హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతగానో పరితపించిన హోల్కర్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 30:**

హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతగానో పరితపించిన అహిల్యాబాయి హోల్కర్ మహమ్మదీయుల దాడులతో ధ్వంసమైన పలు ప్రసిద్ధ ఆలయాలను కోట్లాది రూపాయలు వెచ్చించి పునరుద్ధరించారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. అఖిలభారత భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కృష్ణా జిల్లా బిజెపి ఆధ్వర్యంలో పెడనలో వాసవి ప్రార్థన మందిరంలో శుక్రవారం రాజమాత పవిత్రమూర్తి అహిల్యాబాయి హోల్కర్ 300 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా, రాష్ట్ర బిజెపి నాయకులు పెక్కు సంఖ్యలో తరలివచ్చి ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి కార్యదర్శి పుప్పాల రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో బిజెపి నాయకులు మాట్లాడుతూ నిరాశ చెందకుండా ధైర్యసహసాలతో ఇండోర్ రాజ్యపాలన చేపట్టిన హోల్కర్ ప్రజలకు సుపరిపాలన అందించారని ప్రశంసించారు. దేశ సాంస్కృతిక చైతన్యం, ఆధ్యాత్మిక పరంపర పునరుద్యోగం చేయడానికి హోల్కర్ విశేష కృషి జరిపారని వారు పేర్కొన్నారు. సుపరి పాలన మహిళా సాధికారత సామాజిక న్యాయం జాతి నిర్మాణాలకు ఆమె జీవితం ఆదర్శంగా నిలిచిందని. అన్నారు. దేశానికి సేవలందించిన మహనీయులను మరవకూడదని అయితే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హోల్కర్ ధైర్య సాహసాలు జీవితం చరిత్రను మరుగున పడవేసిందని వారు విమర్శించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం హోల్కర్ ఎనలేని కృషి జరిపారని ప్రశంసించారు. నేటి మహిళలు హోల్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశానికి మేలు చేసే ఉత్తమ మహిళలుగా ఎదగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూపూడి. రంగరాజు( రాష్ట్ర నాయకులు) పంతం.గజేంద్ర( రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) కొఠారి మురళీధర్ బాబు ( కార్యక్రమం కార్యనిర్వాహకులు ) శనక్కాయల.లీలా కుమారి ( కన్వీనర్ ) పత్తిపాటి రమణ, కొల్లూరి. రాధాకృష్ణ, మామిడి లక్ష్మీనారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# సేవలో విద్యకే తొలిప్రాధాన్యత

### ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని

### రవిశంకర్ ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి రూ.10.20 లక్షల చెక్కు అందజేత





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 30:**

అనాథ బాలల విద్యాభ్యున్నతికి ఇన్నర్‌వీల్ క్లబ్ భారీ విరాళాన్ని అందించింది. యడ్లపాడు మండలం కొత్తపాలెం(పుట్టకోట) గ్రామంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఆధ్మాత్మిక గురూజీ రవిశంకర్ ఆశ్రమ పాఠశాల(ఆర్ట్ ఆఫ్ లింగ్)కు రూ.10.20 చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాల్లో పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత విద్య, సౌకర్యాలను అందించడంలో ఇన్నర్‌వీల్ తొలిప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మద్ది లక్ష్మయ్య గ్రూప్స్ కంపెనీ డైరెక్టర్ మద్ది వెంకటేశ్వరరావు, లలితమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో రూ.10.20 లక్షల విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ నిధులతో ఆశ్రమ పాఠశాలలో మూడు బ్లాక్‌ల్లో మరుగుదొడ్ల నిర్మాణం, పుస్తకాలు, తాగునీటి సౌకర్యాలు ఇతరేత్ర వాటిని సమకూర్చనున్నట్లు వెల్లడించారు. క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ ప్రేమలత మాట్లాడుతూ ఆధ్మాత్మిక గురూజీ రవిశంకర్ ఆధ్వర్యంలో కొండవీడు కొండల నడుమ పచ్చని ప్రకృతితో అనాథ విద్యార్థుల కోసం ఆశ్రమ పాఠశాల నిర్వహించడం పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇక్కడ 180 మంది పిల్లలకు మానవత విలువలతో ఉచిత విద్యను అందిస్తున్నారన్నారు. ఇన్నర్‌వీల్ చిలకలూరిపేట శాఖ ఇంతటి భారీ విరాళాన్ని సేకరించి అందించడం అభినందనీయం అన్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు భారీ విరాళాన్ని అందించిన క్లబ్ సభ్యుల్ని హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గట్టు సరోజిని, దాత మద్ది లలిత, డాక్టర్ గట్టు రంగారావు, ఏసీ చైర్మన్ సభ్యులు కోలా విజయలక్ష్మీ, కార్యదర్శి నార్నె జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ టి రమాదేవి, సభ్యులు జాస్తి ప్రమీలా, కె భారతి, ఎం పద్మావతి, జి రత్న, ఆశ్రమ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ - ఎంఈఓ.!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 30**

పెడన మండలంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు ఎంఈఓ-2 వై వి హర నాథ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల స్టాక్ నుండి పాఠశాలల పునః ప్రారంభమయ్యే ( జూన్ 12వ) నాటికి ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో రాబోవు విద్యా సంవత్సరం (2025-26)కి గాను దాదాపు 3,592 మంది ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను లబ్ది పొందనున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలు -15008 ఇంగ్లీష్ మీడియం,2920 తెలుగు మీడియం,662 ఉర్దూ మీడియం మొత్తం18590 పుస్తకాలు విద్యార్థులకు అందించనున్నారు. జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే కొత్త విద్యా సంవత్సరంలో ని విద్యార్థుల పుస్తకాల బరువు తగ్గనుందని ఆయన తెలిపారు. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీలో భాగంగా బుక్స్, యూనిఫామ్, షూస్ బ్యాగ్, అన్నీ కలిపి కిట్ల రూపంలో ఉచితంగా అందించనున్నారు. మండలంలో మొత్తం 3,592 బ్యాగులు,2310 బెల్టులు,22 వేల నోటు పుస్తకాలు,3769 షూస్,3,592 యూనిఫామ్లు విద్యార్థులు ఒకటి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీలు, బెల్ట్ లు వరకు పంపిణీ చేస్తున్నామని మిగిలిన యూనిఫామ్, బ్యాగులు, షూస్ రాగానే పాఠశాల పున ప్రారంభంలో అందిస్తామని ఎంఈఓ తెలిపారు. కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమ్మిలి రాజేంద్ర ప్రసాద్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రఫీవుల్లా సీఆర్పీలు నాగేశ్వరరావు, హామీదుళ్ల, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం - ఎమ్మార్వో అనిల్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే,30**

రక్తదానం ప్రాణదానం తో సమానం అని దాతలు ఇచ్చే రక్తం ప్రాణాలను నిలబెడుతుందని పెడన మండల తహసిల్దార్ కూనప రెడ్డి. అనిల్ కుమార్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రభుత్వ అధికారుల సహకారంతో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మార్వో అనిల్ కుమార్ రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో 42 మంది చొప్పున రక్త దాతలు శిబిరంలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి భవిరి. శంకర్ నాథ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు డాక్టర్ శివప్రసాద్,ఎంఈఓ 2 వై. వి. హర నాథ్,ఏ. ఓ. శిరీష,ఆర్. ఐ. విజయలక్ష్మి, వీఆర్వోలు మణికంఠ, సత్యనారాయణ, పెడన పీహెచ్ సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల జనన నియంత్రణకు(ఏబిసి) సంబంధించి నగరపాలక సంస్థకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తోడ్పాటు అందించడం జరిగింది..



**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్**

నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర , కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం నగర కమిషనర్ చాంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పిలుపునిచ్చిన పి4కు స్పందించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పయినీర్ గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ తరుపున చుక్కపల్లి రాకేష్ ఏబిసికి తోడ్పాటు అందిస్తామని అంగీకార పత్రాన్ని మేయర్, కమిషనర్ కు అందించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వీధి కుక్కల సమస్యలపై ప్రజలు పలు వేదికల్లో ఫిర్యాదులు అందిస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో పశుసంవర్ధక శాఖ నుండి ప్రత్యేకంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ని కూడా డెప్యుటేషన్ పై తీసుకున్నామని తెలిపారు. నగరంలో షుమారు 30 వేల వీధి కుక్కలు ఉన్నాయని గుర్తించామని, వాటికి తక్షణం జనన నియంత్రణ సర్జరీలు, ర్యాబీస్ వ్యాక్సీన్ చేయించాల్సి ఉందన్నారు. ఏబిసి, యాంటి ర్యాబీస్ వ్యాక్సినేషన్ కోసం ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పయినీర్ గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ లు నెలకు రూ.3 లక్షలు వంతున 10 నెలలపాటు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సదరు నిధులను వినియోగించుకొని రోజువారీ షెడ్యూల్ సిద్ధం చేసుకొని, నగరంలో వీధి కుక్కలకు ఏబిసి చేయించడం ద్వారా నగరంలో వీధి కుక్క కాటులు, ర్యాబీస్ వ్యాధి విస్తరణను అడ్డుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పయనీర్ గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జూన్ 4న వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం






**చీరాల,పెన్ పవర్,మే 30**

చీరాల రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి మేరుగ నాగార్జున చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని గాలికి వదిలివేయటం జరిగిందని, కూటమి ప్రభుత్వం చేసిన మోసాలు అరాచకాలు అన్యాయాలపై, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4వ తారీఖున నియోజకవర్గ కేంద్రాలలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమం గురించి నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులను బానిసలుగా చేసేందుకే లేబర్ కోడ్స్ చట్టాలు

**సిఐటియు ఘనంగా సిఐటియు జెండా ఆవిష్కరణ**





**చీరాల , పెన్ పవర్, మే 30**

కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కుట్ర పూరిత ధోరణిగా వ్యవహరిస్తూ యజమాన్యానికి కార్మికులను బానిసలుగా మార్చేందుకే లేబర్ కోడ్స్ చట్టాలను అమలు చేసేందుకు ప్రణాళిక చేసిందని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. శుక్రవారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పేరాలలో ఉన్న స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబురావు ఎం వసంతరావులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరూ ఎన్నో పోరాటాలతో త్యాగాలతో పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుంది అన్నారు. లేబర్ కోడ్స్ చట్టాలు తీసుకువచ్చి కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కూడా చట్టాలను తిప్పి కొట్టాలన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సమ్మె హక్కును వేతనాల పెంపుదలను, ఉద్యోగ భద్రత ఉద్యోగ భద్రత ఇవన్నీ లేబర్ కోడ్స్ చట్టం అమలు అయితే రద్దు జరుగుతుంది అన్నారు. కార్పొరేట్ కంపెనీ యాజమాన్యాల స్వలాభం కోసం కార్మికుల చేస్తున్న కేంద్ర ప్రభుత్వం చర్యలను వ్యతిరేకిస్తూ హక్కుల పోరాటాలకై దేశవ్యాప్తంగా జులై 9వ తారీఖున చేపట్టిన దేశవ్యాప్త బందుకు కార్మికులందరూ ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు క్రాంతి సాగరు, యేసు రత్నం సింగయ్య, సురేష్, ఐ వి ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్- మే 30**

ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముసునూరు కు చెందిన మర్లపాటి శ్రీను - రాజేశ్వరి దంపతుల కుమారుడు సాయి వివాహం ముసునూరులోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం 32వ వార్డుకు చెందిన పల్లపు ప్రసాద్ కుమార్తె వీర రాఘవి ఓణి ల మహోత్సవ కార్యక్రమం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కావలి పట్టణం కచ్చేరిమిట్టకు చెందిన ఆకుల సువార్తమ్మ ప్రథమ జ్ఞాపకార్థ స్తుతి కూడిక వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రూరల్ మండల నాయకులు నాయుడు రాంప్రసాద్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా చిన్నారి వెంట్రప్రగడ పూర్వాన్ష

### రెండవ జన్మదిన వేడుకల సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధుల ఆశీస్సులు పొందిన పూర్వాన్ష్

### వృద్ధులతో కలిసి చిన్నారిని ఆశీర్వదించిన కుటుంబ సభ్యులు




**చల్లపల్లి పెన్ పవర్ మే 30**

చల్లపల్లిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో గోల్డ్ అప్రైజరుగా పనిచేస్తున్న వెంట్రప్రగడ నాగబాబు - ప్రవల్లిక దంపతుల పెద్ద కుమారుడు పూర్వాన్ష్ రెండవ పుట్టినరోజు వేడుకలు స్థానిక పార్వతమ్మతోటలోని కోట వెంకట సుబ్బారావు ఆదరణ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు - ప్రవల్లిక దంపతులు మాట్లాడుతూ తమ పెద్ద కుమారుడు రెండవ పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం మనసుకి చాలా తృప్తిగా ఉన్నదని ఆనందం వ్యక్తం చేశారు. తమ కుమారుని ఆశీర్వదించిన వృద్ధులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటిలో తయారుచేసి తెచ్చిన విందు భోజనాన్ని వృద్ధులకు స్వయంగా అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ వడ్డించారు. అంతేకాకుండా రొట్టెలు, బ్రష్,పేస్ట్, సబ్బులు, నిత్యవసర సరుకులను అందజేశారు. పూర్వాన్ష్ బాబాయ్ అనిల్ కుమార్, నాయనమ్మ వెంకటలక్ష్మి మాట్లాడుతు పూర్వాన్ష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వృద్ధుల దీవెనలు భగవంతుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి మంచి ప్రయోజకుడు అవ్వాలని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యుల పుట్టినరోజులు, శుభకార్యాలు, ఇతర ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకుని ఆరోజును ఆశ్రమంలోని అందరి వృద్ధులు మధ్యన జరుపుకుని వారిని సంతోషపెట్టాలని కోరారు ఇక్కడి వృద్ధులకు భోజనాలు వడ్డిస్తుంటే మనసు ఆనందదాయకంగా ఎంతో తృప్తిని ఇచ్చిందని కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి లైబ్రరీ అధికారి చాపరాల రామ్మోహన్ రావు, పద్మ, షేక్ ఇబ్రహీం, కొల్లూరి నాగరాజు, చిమటూరు వీరబాబు, ముచ్చు కిషోర్ ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పేట పురపాలక సంఘంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

### ప్రజల సమస్యలపై ప్రధాన చర్చ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 30:**

పురపాలక సంఘంలో రేపు, మే 31న, మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో మొత్తం 21 ఎజెండా అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా చర్చకు రానున్న అంశాలు తాగునీటి సరఫరా,పైప్‌లైన్ లీకులు, శుభ్రత పట్టణంలో అనేక చోట్ల తాగునీటి పైప్‌లైన్ లీకుల సమస్య తీవ్రంగా ఉంది. దీనివల్ల నీటి వృథా జరగడమే కాకుండా, కలుషిత నీరు సరఫరా అయ్యే ప్రమాదం కూడా ఉంది. ఈ లీకులను తక్షణమే గుర్తించి, మరమ్మతులు చేపట్టడం, అలాగే సరఫరా అవుతున్న మంచినీటి నాణ్యతను, శుభ్రతను నిర్ధారించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

**రోడ్లు - మరమ్మతులు, నిర్మాణం**

పట్టణంలోని రోడ్ల పరిస్థితి మెరుగుపరచడం మరొక కీలక అంశం. గుంతలు పడిన రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం, చర్యలపై కౌన్సిల్ సభ్యులు చర్చించనున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రోడ్ల మరమ్మతులు అత్యవసరం అని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారు.

**డ్రైనేజీ వ్యవస్థ - శుభ్రత, నిర్వహణ**

పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ, శుభ్రత మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, పూడిక తీత పనులు చేపట్టడం వంటి వాటిపై చర్చ జరగనుంది. అంటువ్యాధులు ప్రబలకుండా నివారించడానికి పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ ఆవశ్యకతపై సభ్యులు దృష్టి సారించనున్నారు. ఈ 21 ఎజెండా అంశాలలో ప్రజల ప్రాథమిక అవసరాలకు సంబంధించిన ఈ అంశాలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మున్సిపల్ చైర్మన్ తో పాటు, కౌన్సిల్ సభ్యులు ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించే అవకాశం ఉంది.

# రేషన్ వ్యానులు రద్దు చల్లపల్లి ఎమ్మార్వో వనజాక్షి

**పెన్ పవర్ చల్లపల్లి మే 30**

రేషన్ పంపిణీ చేసే వ్యానులు రద్దు అయినందున జూన్ ఒకటవ తారీఖు నుంచి చల్లపల్లి మండలం ప్రజలు నిత్యవసర సరుకులు రేషన్ షాపుల వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ పంపిణీ చేస్తారని తెలియజేశారు చల్లపల్లి గ్రామ ప్రజలు సమన్యాయంతో రేషన్ షాపుల వద్ద రేషన్ సక్రమంగా తీసుకోవాలని తెలియజేశారు ముఖ్యంగా రేషన్ షాప్ కి రాలేని వృద్ధులు వికలాంగులు గర్భిణీలకు రేషన్ డీలర్ ఇంటికి వచ్చి కంపెనీ చేస్తారని నీ దగ్గరలో ఉన్న ఏరియాని బట్టి రేషన్ డీలర్ నీ సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## తప్పుడు రాతలు రాస్తే సహించం..!

**సైకో పత్రిక అబద్ధపు సాక్షి దగ్ధం..!**



**కారంపూడి: మే 30 ( పెన్ పవర్ న్యూస్ )**

కూటమి ప్రభుత్వం పైన మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పై నిరాధారమైన తప్పుడు కథనాలు రాస్తే సహించేది లేదని కారంపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణ ప్రధాన కూడలిలో సైకో పత్రిక ( తమరి పత్రిక కాదు అని బ్రాకెట్) అబద్ధపు సాక్షి ప్రతులను( పేరు మార్చడం జరిగింది) తగలపెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అవినీతి పత్రికను స్థాపించిన జగన్ రెడ్డి.. విలువలు దిగజారేలా నిత్యం అబద్దాలను వండి వారుస్తున్నారని..,. కూటమి ప్రభుత్వం పై బురదజల్లే కథనాలను రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇష్టారాజ్యాంగా తమ నాయకుడు బ్రహ్మానంద రెడ్డి పై కించపరిచేలా వార్తలు రాస్తే.., కేసులు నమోదు చేసి న్యాయపోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు అవినీతి సాక్షి..!



**దుర్గి: మే 30 ( పెన్ పవర్ న్యూస్)**

వైసీపీ జేబు పత్రికకు కాలం దగ్గరపడిందని దుర్గి కూటమి పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం దుర్గి మండల కేంద్రంలో జగన్ అవినీతి సాక్షి ( పేరు మార్చబడింది ) పత్రికా ప్రతులను దగ్ధం చేసి.., నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారథ్యంలో మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధితో ముందుకుపోతుంటే చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అవినీతి సాక్షిలో తప్పుడు రాతలు రాపిస్తున్నారని వారు ఆరోపించారు. పచ్చగా ఉన్న గ్రామాల్లో రాక్షస రాజకీయాలను రెచ్చగొడుతూ.., పిన్నెల్లి సోదర్లు మారణకాండ సృష్టిస్తున్నారని విమర్శించారు. తెర వెనుక పిన్నెల్లి సోదర్లు హత్యా రాజకీయాలను ప్రేరిపిస్తుంటే.. తెర ముందు వైసీపీ కరపత్రమైన అవినీతి సాక్షి.. మీడియా ముసుగులో అబద్ధాలను వండివార్చుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని వాపోయ్యారు. అధారాలు లేకుండా తప్పుడు కథనాలు రాస్తే.., జగన్ రెడ్డి మీడియాపై కేసులు నమోదు చేసి.., న్యాయ పోరాటం చేస్తామని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిచ్చి రాతలు రాస్తే కబడ్దార్..!

**అరాచక సాక్షి పై కేసులేస్తాం..!**



**మాచర్ల: మే 30 (పెన్ పవర్)**

పత్రికా ధర్మాలకు.,విలువలకు మాయని మచ్చ అరాచక సాక్షి ( పేరు మార్చడం జరిగింది ) పత్రిక అని మాచర్ల పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక నెహ్రూనగర్ లోని టీడీపీ కార్యాలయం వద్ద అరాచక సాక్షి పత్రిక ప్రతులను నాయకులు తగలపెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వపైనా, ఎమ్మెల్యే జూలకంటి పై తప్పుడు కథనాలు రాస్తే చూస్తూ ఊరుకోమని.., రాజకీయ కరపత్రికగా చెలామణి అవుతున్న అరాచక సాక్షిపై కేసులు వేసి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఏడాది పాలనలో నియోజకవర్గం అభివృద్ధే పరమావధిగా భావించి.., ఎమ్మెల్యే జూలకంటి అహర్నిశలు పాటుపడుతుంటే.. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి తన నీచ రాజకీయాలతో పచ్చని పల్లెల్లో ఫ్యాక్షన్ రాజకీయాలను రెచ్చగొడుతున్నారని వారు ఆరోపించారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని దోచుకున్న అవినీతి సొమ్ముతో స్థాపించిన మీడియాతో జగన్ రెడ్డి నిత్యం సమాజంపై దాడి చేస్తూ..,తన సైకోయిజాన్ని జనంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.